
# సుమబాలలు

## -నల్లాని చక్రవర్తుల గోపాల్



నేను మానసిక శాస్త్రజ్ఞుడ్ని కాను. కనీసం స్కూలు టీచరునైనా కాను. చిన్న పిల్లల మనస్తత్వం తెలుసుకోవటానికి. డిగ్రీ ప్యాసు అయ్యాను కానీ, ఉద్యోగం సంపాదించలేకపోయాను. గోదావరి కాలువ ఒడ్డున నాలుగు ఎకరాల మామిడితోటలో మొక్కల నర్సరీకి యజమానిని - సంఘంలో కొద్దో గొప్పో గౌరవం, అంతస్తు ఉన్న వాడిని. రాధమ్మ లాంటి చిన్న పిల్లను, స్వయానా నా కూతురిని, తోటలో మామిడి చెట్టుకింద మంచంమీద కూర్చోపెట్టుకుని, పువ్వుల గురించి, సీతాకోకచిలుకల గురించి చెప్పడం తప్పంటారా! సృష్టి రహస్యాల గురించి, రాధమ్మకు చెప్పడం కూడని పని అంటారా! నేను చెప్పేది పూర్తిగా వినండి సార్....

ఆరోజు రాత్రి సమయం పన్నెండు దాటింది... నేనూ, రాధమ్మ. ఒక మంచం మీద పడుకుని నిద్రపోతున్నాము. పక్క మంచం మీద నా అర్ధాంగి వైదేహి, నా రెండవ కూతురు కృష్ణవేణి, అదే కిట్టమ్మ నిద్రపోతున్నారు. కిట్టమ్మ సడెన్‌గా లేచి నిలబడింది.

"అమ్మా! సాయం రావే!" అంది వైదేహి అసహనంతో కదిలింది.

"పన్నెండేళ్ళు వచ్చాయి. ఒక్కర్తివీ పోలేవూ?" అంది వైదేహి... ఇది ప్రతి రాత్రీ ఉండే గొడవే-

"అమ్మా! లే! అర్జంటు!" అంది వైదేహిని పట్టి కుదుపుతూ.

"పాడుగోల! పడుకోనివ్వదు" అని లేచి నిలబడింది వైదేహి. ఇద్దరూ పెరటివైపు వెళ్ళారు. నేను మళ్ళీ నిద్రకు ఉపక్రమించాను.

పావుగంట తర్వాత వైదేహి నన్ను నిద్రలేపింది - "ఏమిటి? నేను నీకు సాయం రావాలా?" అన్నాను చిరాగ్గా.

"అది కాదండీ.... మన కిట్టమ్మ...."

"ఏమయింది కిట్టమ్మకి!"

"అరే... మన కిట్టమ్మ చాపమీద కూర్చుంది" అంది వైదేహి. ఆమె కంఠంలో ఉత్సాహం... ఆమె ముఖంలో ఆనందం.. నేను ఒక్క ఉదుటున లేచి కూర్చున్నాను. నేను, వైదేహి నిశ్శబ్దంగా హాలులోకి వచ్చాము. కిట్టమ్మ చెక్క కుర్చీలో కూర్చుని ఉంది. నన్ను చూసి ఎందుకో సిగ్గుపడింది. నాతో చూపులు కలపకుండా జాగ్రత్త పడింది. నేను కిట్టమ్మను సమీపించి ఆమె బుగ్గలపై ముద్దు పెట్టుకున్నాను... 'నా బంగారు తల్లీ! నువ్వెళ్ళి పడుకో!" అన్నాను.

"నేను, కిట్టమ్మ హాలులో పడుకుంటాం... మీరు అత్తయ్యను లేపి విషయం చెప్పండి!" అంది



**అదే ఆడబుద్ధి**

మగవాళ్ళు అందమైన అమ్మాయిల్ని చూసి సరదాగా ఏడిపిద్దామనుకుంటారు. ఏడిపిస్తారుకూడా దానికి అమ్మాయిలు గోరింతలు కొండంతలు చేసి నానా రభస చేసి గోల గోల చేస్తారు. సరే అదే మగవాళ్ళని అమ్మాయిలు ఏడిపిస్తే? పాపం ఆ మగాడు ఎవరితో చెప్పుకుంటాడు? సిగ్గుతో మొగ్గై ముడుచుకుపోతాడు. మరదే ఆడబుద్ధి అంటే అంటోంది రాణీ ముఖర్జీ.

వైదేహి. నేను అమ్మ పడుకుని ఉన్న గదిలోకి వెళ్ళి విషయం చెప్పాను. ఆవిడ ముఖం సంతోషంతో చాటంత అయింది. "నేను అనుకుంటూనే ఉన్నాను. పదిరోజులుగా దాని ముఖం పూతకొచ్చిన గున్నమామిడిలా కళకళలాడిపోతూ ఉంది. చాలాకాలం తర్వాత మన ఇంట మళ్ళీ శుభకార్యం జరగబోతుందన్నమాట... బంతి దశమినాడు పెట్టుకుంటే బాగుంటుంది. చుట్టాలకీ, పక్కాలకీ ఉత్తరాలు రాసి పడేయి... మీ మావగారినీ, అత్తగారినీ పిలవటం మర్చిపోకు" అంది తనూ హాల్లోకి నడిచివస్తూ.

"బంతి రోజున కూరలు ఏం చేస్తే బాగుంటుందత్తయ్యా!" అంది వైదేహి.

"సరే! అప్పుడే అంతదూరం ఆలోచించావూ! ముందర రేపు జరగబోయే వ్యవహారం చూడు. ఒరేయ్ అబ్బాయి... ధాన్యం కొట్టు తాళం తీసి, రెండు కుంచాల ధాన్యం కొలిచి నాకు ఇవ్వు" అంది అమ్మ వైదేహితోను నాతోను మాట్లాడుతూ.

నేను తాళం తీసి, రెండు కుంచాల ధాన్యం కొలిచి, సంచిలోవేసి అమ్మకు ఇచ్చాను.. అమ్మా, వైదేహీ రాత్రి తెల్లవార్లు మాట్లాడుతూనే ఉన్నారు... ఏం వంటలు చేయాలి? ఏం ఏం స్వీట్లు చేయాలి? ఎంతమందిని పిలవాలి? ఎంతమంది వస్తారు? పేరంటం, బట్టలు... వాళ్ళు మాట్లాడుతూనే ఉన్నారు... నేను వచ్చి రాధమ్మ పక్కన పడుకున్నాను. రాధమ్మ నిద్రపోతున్నది... కాదు... రాధమ్మ నిద్రపోతున్నట్లు నటిస్తున్నది... ఆపాటి తెలుసుకోలేనా!

"చిన్నతల్లీ! మన కిట్టమ్మా...." అన్నాను రాధను నిద్రలేపి.

రాధమ్మ బలవంతంగా కళ్ళు తెరిచింది. ఆమె ముఖం పాలిపోయి ఉంది. ఆమె పెదవులు ఒణుకుతున్నాయి.

"ఏం నాన్నా? కిట్టమ్మకు ఏమయింది? అంది మాటలు కూడదీసుకుని.

"అరే!... కిట్టమ్మ...." నాకు ఏం చెప్పాలో తెలియక నీళ్ళు నమిలేసాను.

"హాల్లో అమ్మ, నాన్న, కిట్టమ్మ అందరూ ఉన్నారు. నువ్వు వెళ్ళి చూసిరా" అన్నాను మళ్ళీ.

"నాకు నిద్ర వస్తోంది నాన్నా" అని అటువైపు తిరిగి పడుకుంది రాధమ్మ.

"అదికాదురా అబ్బాయి!" అంటూ అమ్మ ఆ గదిలోకి ప్రవేశించింది. "ఇంటిముందర నాలుగు రోజులు ముందుగా తాటాకు పందిరి వేయిస్తే బాగుంటుంది. మనవాళ్ళంతా నాలుగు రోజులు ముందరే వస్తారు" అంటూ రాధమ్మను చూసింది. "ఇది చూడు తాడిలా పెరిగింది. పద్నాలుగు నిండాయి.. ఇంకా ముచ్చట కాలేదు. పెద్దది ఇలా ఉండగా, చిన్నదానికి బంతి అంటే నలుగురూ నాలుగు విధాలుగా అంటారు" అంది.

"ఏంటమ్మా! నీ ధోరణి?" అన్నాను విసుగ్గా.

"అదేరా! ఏవో మందులూ, మాకులూ దొరుకుతూనే ఉంటాయి... ఇప్పుడు ఇంజక్షన్లు కూడా ఇస్తున్నారట... నువ్వు ఉపేక్షించక రాధను కూడా ఒక దారిలో పెడితే నాకు భారం తీరుతుంది" అంది అమ్మ.

"ఇప్పుడు ఏం మించిపోయిందమ్మా! కొన్నాళ్ళు ఆగి చూద్దాం" అన్నాడు.

"ఏ వయసుకి ఆ ముచ్చట.... మరి కొన్నాళ్ళాగితే మందులు కూడా పనిచేయవు... ఆ తర్వాత నీయిష్టం!" అని ఆవిడ హాల్లోకి వెళ్ళిపోయింది.

"చిన్నతల్లీ! నిద్రపోతున్నావా!" అంటూ రాధమ్మ ముఖంపై చేయివేశాను. నా చేతి వేళ్ళకు వెచ్చని కన్నీరు తగిలింది. రాధమ్మ నా చేతిని విసురుగా నెట్టేసింది.

"నాన్న మీద కోపం ఎందుకే వెర్రితల్లీ!" అన్నాను. రాధమ్మ నా గుండెల్లోకి ఒరిగిపోయి బావురుమని ఏడ్చింది.

"ఎందుకమ్మా! ఎందుకూ? ఇప్పుడేమయిందని?" అన్నాను.

"ఏదో పీడకల వచ్చింది నాన్నా!" అంది రాధమ్మ... రాత్రంతా రాధమ్మ ఏదో ఆందోళనగా అసహనంగా కదులుతూనే ఉంది.. హాల్లోకి మాత్రం వెళ్ళలేదు - చెల్లెల్ని పలకరించలేదు.

మర్నాడు రాధమ్మ మామూలుగా స్కూలుకి వెళ్ళటానికి ముస్తాబయింది. ఆమె ముఖం బరువుగా ఉండటం గమనించాను. వంటగదిలో కూర్చుని నేను కాఫీ తాగుతూ ఉంటే, రాధమ్మ కంచం ముందరపెట్టుకుని కూర్చుంది. వైదేహి కంచంలో చద్దన్నం వడ్డించింది.

"టిఫిన్ చేయడానికి వీలులేదు - కాస్త హోటల్‌కి వెళ్ళి నాలుగు ఇడ్లీలు పార్శిల్ తీసుకురండి... ఈ నాలుగు రోజులూ కిట్టమ్మ చద్దన్నం తినదు!" అంది వైదేహి. "నేనూ చద్దన్నం తినను... నాకు ఇడ్లీలు కావాలి" అని రాధమ్మ కంచం నేలకేసి కొట్టింది. అన్నం నాలుగు మూలలా చెదిరింది.

"నీకేం పోయే కాలం వచ్చింది? ఉదయానే లేచి నడ్డి విరిగేలా వంటిల్లు కడిగాను. ఇదంతా నువ్వే తుడిచి శుభ్రం చేయి" అంది వైదేహి కోపంగా.

"నువ్వే తుడుచుకుని శుభ్రం చేసుకో!" అంది మరింత కోపంగా రాధమ్మ.

"క్రితం జన్మలో నువ్వు నా శత్రువ్వి... అందుకే ఈ జన్మలో ఇలా పగ సాధిస్తున్నావు" అంది వైదేహి.

"తెలిసిందిగా! ఇక నోరు మూసుకో!" రాధమ్మ.

"ఏంటామాటలు చిన్న పెద్ద లేకుండా! ఇదంతా మీ నాన్న ఇచ్చిన అలుసు కాదూ! ఏళ్ళు రాగానే సరా! కిట్టమ్మను చూసి ఎంత బుద్ధిశాలితనమో... అందుకే... అందుకే...దేవుడు నిన్నలా... నిన్నిలా..."

"వైదేహి!" నేను అరిచాను. వైదేహి కొంచెం తమాయించుకుని నవ్వేసింది.

"అందుకనే దేముడు నిన్నిలా నాన్నకూచిలా తయారుచేశాడు. చద్దన్నం ఇష్టం లేకపోతే, వేడి అన్నం కూడా తయారయింది. నాన్న స్నానం అయ్యాక తండ్రీ కూతుళ్ళు ఇద్దరూ కలిసి భోంచేయండి. మీరే వడ్డించుకోండి. నేను ఊర్లోకి వెళ్ళి, పేరంటం చెప్పుకోవాలి" అంది.

రాధమ్మ ముఖం కోపంతో ఎరుపెక్కింది. ఆమె కళ్ళు వర్షించే మేఘాల్లా ఉన్నాయి. "బెండకాయ కూర మూకుట్లో ఉంది... నాన్నకి వేయటం మర్చిపోకు" అంది వైదేహి.

"ఈరోజు కూడా బెండక్కాయ కూరేనా! నామీద నీకు ఎందుకింత కక్ష? నేను ఆకలితో మాడి చస్తాను" అంది రాధమ్మ.

"రోజూ ఎక్కడ చేసాను! నిన్న వంకాయ, మొన్న మజ్జిగ పులుసు. బెండకాయ చేసి పదిరోజులయింది.. అయినా నాలుగు రకాల కూరలు వేసుకుని తినవు.. అందుకే నువ్వు ఇలా..."

"వైదేహి!" నా అరుపుకి ఇల్లు దద్దరిల్లింది. రాధమ్మ ముఖాన్ని చేతులతో కప్పుకుని ఏడుస్తూ పేరటివైపు పరిగెత్తింది. నేను వెనుకనే వెళ్ళి సముదాయించాను. రాధమ్మ స్కూల్‌కి వెళ్ళనని పేచీ పెట్టింది. మానేయమన్నాను. అమ్మతో కలిసి పేరంటం, పిలుపులకి వెళ్ళనని మొరాయించింది. నేను "పోనీలే వెళ్ళకు" అన్నాను.

భోజనాలు అయ్యాక, నేను తోటకి స్కూటర్ మీద బయలుదేరుతూ ఉంటే, స్కూటర్ వెనుక ఎక్కి కూర్చుంది. "అమ్మ లిల్లీపూలు, కనకాంబరాలు కోసి తీసుకురమ్మంది." అంది. ఆమె ముఖంలో దీనత్వం, కంఠంలో దుఃఖం నన్ను కదిలించేసాయి.

తోటకు వెళ్ళిన తర్వాత ఆపనీ, ఈపనీ చూసుకుని కాస్త తీరిక చేసుకునేసరికి



## రొమేన్స్

అభిషేక్ బచ్చన్ ఇప్పుడిప్పుడే దార్లో పడుతున్నాడు. ఆడవాళ్ళను చూస్తే ఆమడదూరంలో కనిపించే అభిషేక్ రాణీ ముఖర్జీ హృషితాలతో సరసాలకు సిద్ధమవుతున్నాడు ఈమధ్య. బహుశా ఇదంతా కరిష్మా చలవేనేమో!

మధ్యాహ్నమయింది. పనివాడు ప్రతిరోజులాగే మంచం తెచ్చి, మామిడి చెట్టుక్రింద వేసాడు. నేను విశ్రమించాను. రాధమ్మ పూలుకోసుకుని వచ్చి, అరటినారతో మాల అల్లటం ప్రారంభించింది. ఆమె ముఖంలో కళా, కాంతీ లేవు.

"చిన్నతల్లీ! ఇలా దగ్గరగా వచ్చి కూర్చో!" అన్నాను. రాధ మంచంమీద తలవంచుకుని కూర్చుంది. ఆమె ఒడినిండా విరిసీ విరియని పూలమొగ్గలు.

"ఈ మొగ్గలన్నీ సాయంత్రానికి విచ్చుకుంటాయి. కొన్ని మొగ్గలు త్వరగానూ, మరికొన్ని ఆలశ్యంగానూ! కొన్ని రేపు ఉదయానికి గాని విచ్చుకోవు!" అన్నాను. రాధమ్మ తల ఎత్తలేదు. నావైపు చూడలేదు. ఆమె ముఖంలో ఏదో ఆందోళన...ఈ చిన్ని మొగ్గను నేను ఎలా సమాధాన పరచను? ఆమెకు తెలియని ఒక జీవిత రహస్యాన్ని ఆమెకు అర్థమయ్యే భాషలో ఎలా చెప్పగలను? కన్నకూతురుతో ఇటువంటి మాటలు చెప్పవలసిన అవసరం ఏ తండ్రికి అయినా ఏకాలంలోనయినా వచ్చిందా? ఆ తండ్రి సిగ్గుపడ్డాడా? భేధపడ్డాడా! సందేహించాడా! గులాబి మొగ్గవంటి ఈ ముఖంలో చిరునవ్వు కాంతిని ఎలా పూయించగలను!

నేను మాటలకోసం తడుముకున్నాను. నేను సైకాలజీ చదవలేదు. నా మనస్సులో అభిప్రాయాలను స్పష్టంగా క్లుప్తంగా చెప్పగలిగిన తెలివితేటలు నాకు లేవు. నేను ఒక సామాన్యమైన తండ్రిని నా బిడ్డ బాధ పడితే నేను ఓర్వలేను. అలాగని ఆమెను ఎలా ఓదార్చాలో నాకు తెలియదు.

"ఈ మామిడి చెట్టు చూశావా? వేసి ఐదు ఏళ్ళయింది. ఇంకా కాపుకి రాలేదు. ఆ చివర కనిపిస్తున్న మామిడి చెట్టు వేసి మూడేళ్ళయింది. అప్పుడే కాపుకి వచ్చేసింది. రెండు మొక్కలకీ ఒకేలాగే నీళ్ళు పోశాను. ఒకలాగే ఎరువులు వేశాను. రెండు మొక్కలూ ఒక తల్లి చెట్టునుండి వచ్చిన అంటు మొక్కలే" అన్నాను.

రాధమ్మ నావైపు శూన్యంలో చూసి, మళ్ళీ తలదించుకుంది.

"అక్కడ కనిపిస్తున్న జామ చెట్టు చూశావా!"


రాధమ్మ చివాలున తల ఎత్తింది... ముని పంటితో పెదవి నొక్కిపెట్టింది.

"చూశాను... ఆ జామ చెట్టు వేసి వెయ్యేళ్ళు అయింది - కొండమీద కనిపించే జాంచెట్టు వేసి లక్ష సంవత్సరాలు అయింది. రెండు చెట్లూ పిడుగుపడి చచ్చాయి" అంది కసిగా.

నేను తెరలు తెరలుగా నవ్వాను.... నా అలకల చిలుక రాధమ్మ నవ్వలేదు. విసురుగా లేచి నిలబడింది. ఆమె ఒడిలో ఉన్న పూలు కొన్ని మంచం మీద చాలా పూలు నేలమీద రాలాయి. రాధమ్మ గుప్పెడు మొగ్గలు తీసుకుని నా ముఖం మీదకు విసిరికొట్టింది. ఆమె కసి ఇంకా తీరలేదు. చెట్టునీడలో పదిలంగా పవళమల్లితీగె ఉన్న కుండీని ఎత్తి నేలమీద పడేసింది. కుండీ భళ్ళున బద్దలయింది. మళ్ళీ నా దగ్గరకు వచ్చి కూర్చుంది... నాకు కోపం రాలేదు. రాధమ్మపై మరింత ప్రేమా, వాత్సల్యం కలిగాయి.

చెదిరిన పూల మొగ్గల పరిమళానికి సీతాకోకచిలుక ఒకటి వచ్చి మంచం చుట్టూ ప్రదక్షిణాలు చేసింది. దాని రెక్కల వర్ణసౌందర్యానికి, అచ్చెరువందుతూ కన్నార్పకుండా చూసింది రాధమ్మ. నాకు అయిడియా చిక్కింది.

తర్వాత నేను రాధమ్మకి సీతాకోకచిలుక జీవిత



చరిత్రను చెప్పాను. ప్యూపా, లార్వా నుండి సంపూర్ణ సీతాకోకచిలుకగా మారే దశలు వివరంగా చెప్పాను. తేనెటీగలు, అండాన్ని ఛేదించుక్కుని బయటకు వచ్చే కోడిపిల్లలూ, వచ్చీరాని రెక్కలతో ఎగరటానికి ప్రయత్నం చేసే రామచిలుకలూ, ఇంకా మొగ్గలు పూలుగా మారి కాయలుగా రూపాంతరం చెందే పరిణామక్రమం... నాకు తెలిసినవన్నీ చెప్పాను.

రాధమ్మ అన్నీ వింది... ఆమె ముఖం ప్రశాంతంగా మారింది... కన్నుల్లో కలత పూర్తిగా పోలేదు.

"మా వంశంలో నువ్వు పెద్ద ఆడపిల్లవు... నీకు కొన్ని బాధ్యతలు ఉన్నాయి తల్లీ!" అన్నాను.

రాధ ఏమీ మాట్లాడలేదు.

"నీకు తెలుసుగా! నేను మా నాన్నకి పెద్ద కొడుకుని. నా తర్వాత లక్ష్మణ బాబాయి... నాకంటే ఏడు సంవత్సరాలు చిన్నవాడు" అన్నాను.

రాధ తెలుసన్నట్లుగా తల ఊపింది.

"లక్ష్మణ నాకంటే తెలివైనవాడు. చదువుల్లో ఫస్టున ఉంటాడు. నేను డిగ్రీ పూర్తి చేసి ఏడు సంవత్సరాలు అయినా, నాకు ఉద్యోగం రాలేదు... వాడు డిగ్రీ పూర్తి చేసిన రెండు నెలలకే వాడికి బ్యాంకులో ఉద్యోగం వచ్చింది... వాడికి ఉద్యోగం వచ్చిన రోజున ఇంట్లో పండుగ చేశారు. ఊరంతా పిలిచి భోజనాలు పెట్టారు. వచ్చిన వారంతా నన్ను చూసి పరిహాసం చేసేవాళ్ళే. అందరూ లక్ష్మణని మెచ్చుకునేవారే. మా తాతగారు అంటే మానాన్న లక్ష్మణకు ప్రత్యేకంగా నాలుగు జతల కొత్త బట్టలు కుట్టించారు. 'వాడు బయటకు వెళ్ళి ఉద్యోగం చేయవలసినవాడు. అందుకనే వాడికి ఖరీదైనవి కొన్నాను... పేడ పిసుక్కునేవాడివి, నువ్వు కాస్త తగ్గు' అన్నారు. ఆరోజు నేను ఎంతో బాధపడ్డాను" అన్నాను బరువుగా.

రాధమ్మ నాకు దగ్గరగా జరిగింది.

"లక్ష్మణకోసం చాలా పెళ్ళి సంబంధాలు వచ్చాయి. అందరూ లక్ష్మణని కోరుకున్నవారే! నాకోసం ఒక్క సంబంధం వచ్చేదికాదు. మానాన్న విసిగిపోయారు..! ఎన్నాళ్ళు ఇలాగ! మంచి సంబంధాలు అన్నీ చేయి జారిపోయాయి. కనీసం ఈ సంబంధమైనా లక్ష్మణకి ఖాయం చేస్తాను. నీకు తీరిగ్గా ఏ పేద ఇంటి పిల్లనో వెతుక్కోవచ్చును" అన్నారు. నేను చేయగలిగినదేముంది? లక్ష్మణకి పెళ్ళి అయ్యింది. లక్ష్మణకి వాళ్ళ మావగారు బంగారు ఉంగరం, పట్టుబట్టలు, సూటూ అన్నీ పెట్టారు. ఆ పెళ్ళిలో నాకు అన్నీ అవమానాలే. అందరు నన్ను చూసి ఆట పట్టించేవాళ్ళే... నేను అన్నీ ఓర్చుకున్నాను. భార్యను తీసుకుని లక్ష్మణ మన ఇంటికి వచ్చాడు. ఆరోజు జరిగిన సంఘటన నేను జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేను" అన్నాను. నా కంఠం వణికింది... నా కన్నుల్లో నీరు వచ్చింది.

రాధమ్మ నాకు మరీ సమీపంగా వచ్చింది. తన సుకుమారమైన చేతులతో నా కన్నీరు తుడిచింది. తను ఎందుకనో జలజల కన్నీరు రాల్చింది. నా గుండెలపై పడుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. నన్ను చిట్టిపొట్టి మాటలతో ఓదార్చింది. లక్ష్మణని , వాడి పెళ్ళాన్ని శాపనార్థాలు పెట్టింది.

"ఇంతకీ ఆ రోజున ఏం జరిగింది?" అంది అనునయంగా. ఆ క్షణంలో ఆమె సంపూర్ణ స్త్రీత్వాన్ని సంతరించుకున్న మాతృదేవతలా కనిపించింది.

"ఆ రోజున నేను చాలా ఆవేశపడ్డాను. చిరాకు పడ్డాను. నేను నిర్వికారంగా ఉండటానికి ప్రయత్నించాను. కానీ, నావలన కాలేదు. చుట్టుప్రక్కలా ఎవరూలేని సమయంలో మా అమ్మ అంటే నానమ్మ నా దగ్గరకు వచ్చింది. నా మనసులో రగులుతున్న అగ్ని పర్వతాల వేడిమిని ఆమె అర్థం చేసుకుంది... నన్ను శాంతపరిచింది.

"ఈ కుటుంబానికి నువ్వు పెద్ద కొడుకువి... నీకు కొన్ని బాధ్యతలు ఉన్నాయి.. నీకంటే చిన్నవారి ఉన్నతిని చూసి, నువ్వు గర్వపడాలి. వారిని నువ్వు నిండు మనసుతో ఆశీర్వదించాలి. పెద్దవారి ఆశీర్వాదబలం వారిని ఇంకాముందుకి నడిపిస్తుంది. శ్రీకృష్ణుని మహోన్నతికి కారణం బలరాముని ఆశీర్వాదబలం కాదా! ధర్మరాజు ఆశీర్వాదం లేకపోతే భీముడు, అర్జునుడు అంత గొప్పపనులు సాధించగలిగేవారా!" అంది మీ నానమ్మ. నేను లక్ష్మణని, వాడి భార్యని ఆశీర్వదించాను. నా మనస్సు తేలికపడింది' అన్నాను.

రాధమ్మ నా ముఖంలోకి తదేకంగా చూసింది. ఆమె పెదవులపై శతకోటి కాంతులతో మందహాసం వెల్లివిరిసింది.

"రండి నాన్నా... ఇంటికి వెళదాం! సాయంత్రమయింది. చెల్లికి పూలజడ వేయాలి. మొట్టమొదట నేనే ఆశీర్వదిస్తాను" అంది. ❋


**త్వరలో ప్రారంభం!**

**కొత్త శీర్షిక**

# కెరీర్ కౌన్సిలింగ్

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వార పత్రికలో యువతరానికి అత్యంత ఉపయోగకరమైన సరికొత్త శీర్షిక "కెరీర్ కౌన్సిలింగ్" ని త్వరలో ప్రారంభించపోతున్నామని తెలియచేయటానికి సంతోషిస్తున్నాము.

క్రమం తప్పకుండా ప్రతివారం ప్రచురించే ఈ శీర్షికని ప్రస్తుతం 'కెరీర్ గైడ్' శీర్షికని నిర్వహిస్తున్న డా.కుమార్ అన్నవరపు, ఎం.ఏ(హిస్టరి), ఎం.ఏ(సోషియాలజి), ఎం.ఫిల్., బి.ఎల్., పి.జి.డి.పి.ఆర్., పి.హెచ్‌డి నిర్వహిస్తారు. పాఠకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాము.

మీ కెరీర్‌కి, ఉద్యోగావకాశాలకి సంబంధించిన ప్రశ్నలని 'కెరీర్ కౌన్సిలింగ్' శీర్షిక పేర సంపాదకుడు, ప్రియదత్త సకుటుంబ సచిత్ర వార పత్రిక, ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్, పోస్ట్ బ్యాగ్‌నెం.399, మైలాపూర్, చెన్నయ్- 600 004 చిరునామాకి ఈక్రింది కూపన్ జతపరచి పంపగలరు.

కూపన్

**ప్రియదత్త**

సకుటుంబ సచిత్ర వార పత్రిక

**"కెరీర్ కౌన్సిలింగ్"**

ప్రశ్న పంపిన వారి పేరు :----------------------------------------

పూర్తి చిరునామా :----------------------------------------

----------------------------------------

---------------------------- పిన్‌కోడ్ ----------------